www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
బుధవారం | 25 | డిసెంబర్ | 2024 పేజీలు 8

## పైలాన్‌ను పరిశీలించిన సిపిఐ నాయకులు




ప్రజాపక్షం/ఖమ్మం : భారత కమ్యూనిస్టు పార్టీ శత సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా ఏర్పాటు చేయనున్న పైలాన్ పనులను సిపిఐ నాయకులు మంగళవారం పరిశీలించారు. శత సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ఈనెల 26న పైలాన్ ఆవిష్కరణ జరగనుంది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పైలాన్ వద్ద అరుణ పతాకాన్ని ఆవిష్కరించి శత ఆవిర్భావ ఉత్సవాలను ప్రారంభించనున్నారు. పరిశీలించిన వారిలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, ఎస్‌కె జానిమియా, సిద్దినేని కర్ణకుమార్, హవేలీ ఏరియా కార్యదర్శి ఏనుగు గాంధీ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ పాల్గొన్నారు.

# అమిత్ షా తక్షణం రాజీనామా చేయాలి





-కేంద్ర ప్రభుత్వానికి కొనసాగే హక్కు లేదు
-ఖమ్మంలో కాంగ్రెస్ ర్యాలీ
-పాల్గొన్న మంత్రులు మల్లు భట్టివిక్రమార్క, తుమ్మల

ప్రజాపక్షం/ఖమ్మం : భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా తక్షణం రాజీనామా చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగంపై ప్రమా ణం చేసిన కేంద్ర ప్రభుత్వానికి అధికారంలో కొనసాగే హక్కు లేదని ఆయన తెలిపారు. మంగళవారం ఖమ్మంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం భట్టి మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామిక దేశంగా భారత్

మిగతా 2లో..

# ముస్తాబైన చర్చీలు



నేడు క్రిస్మస్

ప్రజాపక్షం/భద్రాచలం : ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలకు సర్వం సిద్ధమైంది. ఈ సందర్భంగా చర్చీలను ముస్తాబు చేశారు. లోకరక్షకుడు ఏసుపుట్టిన రోజును పురస్కరించుకుని దేవాలయాలను సర్వాంగ సుదరంగా వెలుగులు విరజిమ్ముతున్నాయి. ప్రధానంగా జిల్లా కేంద్రంలోని కొత్తగూడెంలోని సెయింట్ అద్రూస్ సిఎస్ఐ చర్చీ, క్వేవియర్ చర్చీ, భద్రాచలం సిఎస్ఐ చర్చీ, పాల్వంచ ఆరోగ్యమాత చర్చీలతో పాటు ఇండిపెండెంట్, బాప్టిస్టు, రోమన్ క్యాథ్లిక్, హెబ్రోన్, బైబిల్ మిషన్ చర్చీలు కూడా వేడుకకు సిద్ధమయ్యాయి. 25వ తేది తెల్లవారు ఝామున 4 గం.ల నుండి క్రిస్మస్ ఆరాధనలు చర్చీల్లో ప్రారంభం అవుతాయి. ఈ సందర్భంగా దైవసేవకులు ఏసుక్రీస్తు జన్మదిన వృత్తాంతాన్ని భక్తులకు అర్థమయ్యే రీతిలో వివరించనున్నారు. పండుగను పురస్కరించుకుని పిల్లాపాపలు నూతన వస్త్రాలను ధరించి ఆలయాలకు చేరుకోనున్నారు. పిండివంటల గుమగుమలతో పాటు, బంధువులు, ఆడ పిల్లల రాకలతో ఆయా ఇళ్లు కళకల్లాడుతున్నాయి. క్రిస్మస్ సందర్భంగా వ్యాపార సముదాయాలు క్రిక్కిరిసిపోయాయి. వస్త్రా, ఫ్యాన్సీ, ఫుట్‌వేర్‌తో దుకాణాలతో పాటు బంగారు ఆభరణాలు విక్రయించే షాపులు కొనుగోలు దారులతో నిండిపోయాయి. బంగారం ధర అధికంగా ఉన్నప్పటికి పండుగ పేరుమీద కొనుగోళ్ల జోరు పెరిగింది.

# 26న భారీ ప్రదర్శన, ఆవిర్భావ సభ




-ఏడాది పొడవునా సంబురాలు
-కమ్యూనిస్టులు బలహీనపడితే ప్రజలకు నష్టం
-రాజ్యాంగ విలువలపై బిజెపి దాడి
-హామీలను విస్మరిస్తే నష్టం తప్పదు
-మీడియా సమావేశంలో సిపిఐ నేత బాగం

ప్రజాపక్షం/ఖమ్మం : భారత కమ్యూనిస్టు పార్టీ 100వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా డిసెంబర్ 26న ఉదయం 10 గంటలకు ఖమ్మం పాత కలెక్టరేట్ నుండి భక్తరామదాసు కళాక్షేత్రం వరకు ఎర్ర కవాత్ నిర్వహిస్తున్నామని, భక్తరామదాసు కళాక్షేత్రంలో ఆవిర్భావ సభ జరుగుతుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. తొలుత ఇందిరా నగర్‌లో ఏర్పాటు చేసిన పైలాన్ వద్ద శత సంవత్సర ఉత్సవాలకు చిహ్నంగా అరుణ పతాకాన్ని ఆవిష్కరించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు , రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పర్స పద్మ పాల్గొంటారని ఆయన తెలిపారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ స్వాతంత్రానికి పూర్వమే అనేక నిర్బంధాలను ఎదుర్కొందని స్వాతంత్ర సంగ్రామంలోనూ, ఆ తర్వాత జరిగిన అనేక పోరాటాల్లోనూ సిపిఐ అత్యంత కీలక భూమిక పోషించిందని హేమంతరావు తెలిపారు. హక్కుల సాధన, త్యాగాలు కమ్యూనిస్టు పార్టీ సొంతమని, త్యాగాలు, రక్తతర్పణతోనే కమ్యూనిస్టు పార్టీ 99 ఏళ్ల ప్రస్థానం కొనసాగిందన్నారు. కాన్పూర్, పెషావర్, విశాద సహా అనేక కుట్ర కేసులను ఎదుర్కొన్నదని, మహత్తర తెలంగాణ పోరాటం ప్రపంచ చరిత్రలోనే సువర్ణక్ష లిఖితమని హేమంతరావు తెలిపారు. ప్రజల కోసం కమ్యూనిస్టులు చేసిన పోరాటాల ఫలితంగా భూ సంస్కరణలు

మిగతా 2లో..

# అమిత్ షా తక్షణం రాజీనామా చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

మనగలుగుతుందని ఇందుకు కారణం బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే అన్నారు. రాజ్యాంగం ప్రతి ఒక్కరికి సంబంధించిందని ఈ రాజ్యాంగం ద్వారానే ప్రతి ఒక్కరికి ఓటు హక్కులు, ఆస్తి హక్కు, దేశ వనరులు, సంపద సమానంగా పంచబడ్డాయని భట్టి తెలిపారు. రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యాఖ్యలు చేసిన హోంశాఖ మంత్రి అమిత్ షా రాజీనామా కోరడం దేశ ప్రజల నైతిక హక్కు అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని గౌరవించని వ్యక్తులు అధికారంలో ఎలా కొనసాగుతారని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని బలహీనపర్చాలని బిజెపి చూస్తుందని తుమ్మల తెలిపారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు అన్ని జిల్లాల్లో నిరసన ర్యాలీలు జరుగుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వానికి నిరసన తెలియజేసేందుకే ర్యాలీలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, నగరమేయర్ పునుకొల్లు నీరజ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర, దొబ్బల సౌజన్య, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ప్రదర్శన అనంతరం కేంద్ర ప్రభుత్వానికి పంపేందుకు కలెక్టర్‌కు లేఖ అందజేశారు.



# 26న భారీ ప్రదర్శన, ఆవిర్భావ సభ

(మొదటిపేజీ తరువాయి)

అమలయ్యాయని, బ్యాంకుల జాతీయకరణ జరిగిందని ఇటీవల కాలంలో జాతీయ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, ఎనిమిది గంటల పని విధానం అనేక హక్కులు కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే వచ్చాయన్నారు. కమ్యూనిస్టులు బలహీనపడిన కారణంగా పాలకులు హక్కులను హరించివేస్తున్నారని, ప్రజలను విస్మరించి పాలన సాగిస్తున్నారని హేమంతరావు తెలిపారు. భారత రాజ్యాంగ రచనపై కమ్యూనిస్టుల ప్రభావం ఉందని అందుకే సమాన హక్కులు, సంక్షేమ పథకాలు రాజ్యాంగంలో పొందుపర్చబడ్డాయన్నారు. ఇప్పుడు బిజెపి రాజ్యాంగ విలువలపై దాడి చేస్తుందని మౌలిక సూత్రాలను మార్చేందుకు ప్రయత్నిస్తూ హిందూత్వ ఎజెండాను ముందుకు తెస్తుందన్నారు. రాజ్యాంగ సంస్థలను కక్ష సాధింపుకు, స్వార్థం కోసం వాడుకుంటుందని హేమంతరావు తెలిపారు. అంబేద్కర్‌పై అమిత్‌షా వ్యాఖ్యలు ఉద్దేశపూర్వకంగానే చేశారని అణగారిన వర్గాల ప్రయోజనం దెబ్బతీసే కుట్ర షా మాటల వెనుక దాగి ఉన్నదన్నారు. ఒకే చట్టం, ఒకే దేశం, ఒకే ఎన్నిక పేరుతో నియంతృత్వానికి బిజెపి బాటలు వేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి హామీల అమలులో చిత్తశుద్ధి కొరవడిందని అందుకే ప్రజల్లో అసంతృప్తి మొదలైందన్నారు. రైతు రుణమాఫీలో స్పష్టత లేదని ఖమ్మంజిల్లాలో 50 శాతం మందికి కూడా రుణమాఫీ వర్తించలేదన్నారు. నాల్గవ విడత విడుతల చేసిన రూ.3,500 కోట్లు రైతుల ఖాతాల్లో జమ కాలేదన్నారు. రైతు భరోసాను ఒకేసారి రూ.15వేలు ఇవ్వాలని, కౌలు రైతులకు కూడా ఇవ్వాలని కోరిన హేమంతరావు నిరుపేదలకు ఇచ్చే రూ.12వేలకు సంబంధించి లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు ఇవ్వాలని రాజకీయాలకు అతీతంగా ఎంపిక చేయాలన్నారు. పుష్ప 2 విడుదల సంధ్య థియేటర్ ఘటనకు సంబంధించి రాజకీయాలు తగవని చట్ట ప్రకారం చర్యలు తీసుకుని దీని ద్వారా ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడం సరికాదన్నారు. మీడియా సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రా బాబు, ఎస్‌కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలకు సిద్ధంగా ఉండండి : సండ్ర

**ప్రజాపక్షం/పెనుబల్లి:** రానున్న రోజుల్లో జరగబోయే ప్రజా ఉద్యమాలకు గ్రామాల్లోని ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త సిద్ధంగా ఉండాలని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కార్యకర్తలను కోరారు. మంగళవారం పెనుబల్లిలోని బీఆర్ఎస్ నాయకులు కోటగిరి సుధాకర్‌బాబు నివాస గృహంలో కార్యకర్తలతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కార్యకర్తలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు తప్పుడు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిందని వీటన్నంటినీ ప్రజలకు వివరిస్తూ ఉద్యమాలకు సిద్ధంగా ఉండి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టాలన్నారు. తప్పుడు కేసులతో ప్రజా ఉద్యమాలను, కార్యకర్తలను అణచివేయాలని చూస్తున్నారని వీటన్నంటికి బెదిరిదే లేదని ప్రతి కార్యకర్త రానున్న రోజుల్లో సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు కనగాల వెంకటరావు, కోటగిరి సుధాకర్‌బాబు, మందడపు అశోక్‌కుమార్, పసుమర్తి వెంకటేశ్వరరావు, చెక్కిలాల లక్ష్మ ణరావు, కొప్పుల గోవిందరావు, చిలుకూరి వెంకట రామారావు, నాగదాసు, చింతనిప్పు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/కూసుమంచి :** ఈ నెల 26వ తేదిన సీపీఐ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజ్మీరా రామ్మూర్తి నాయక్ అన్నారు. మంగళవారం సీపీఐ గైగోళ్లపల్లి గ్రామ శాఖ కార్యదర్శి తేలు పిచ్చయ్య అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కౌన్సిల్ సమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ నెల 26 వ తేదీన ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో జరగబోయే సీపీఐ శత జయంతి ఉత్సవాలు జయప్రదం చేయాలని అన్నారు. పేద ప్రజల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం నిరంతరం సిపిఐ పనిచేస్తుందని, దున్నేవానికే భూమి కావాలని, తెలంగాణ సాయుధ పోరాటం నడిపి, వేలాది ఎకరాలను పేదలకు భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని, ఎందరో కమ్యూనిస్టు యోధులు ఈ పార్టీ కోసం తమ ప్రాణాలు త్యాగం చేశారని, వారిని స్పూర్తి గా తీసుకొని ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం ఎన్నో పోరాటాలు కొనసాగించారని, త్యాగాల పోరాటాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐదేనన్నారు. ఇది అజరామరమని, దేశంలో పేదరికం ఉన్నంతవరకు కమ్యూనిస్టు వారికి అండగా పోరాడుతూనే ఉంటుందని దీని కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని, పార్టీ పుట్టిన రోజును పండుగ దినంగా జరపాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి భూక్యా నరసింహ, సహాయ కార్యదర్శి జిల్లా లింగయ్య, గిరిజన సమాఖ్య జిల్లా నాయకులు జగన్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు గుండెపంగు మల్లేష్, లాల్ సింగ్ తండా శాఖ కార్యదర్శి శ్రీకాంత్, నాయకులు జిల్లా శంకర్, అల్లి వెంకటేశ్వర్లు, ప్రసాద్, పాండు రంగాచారి, బొడ్డు నవీన్, వెంకటయ్య, జిల్లా గురవయ్య, తేలు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# హత్యకేసును చేధించిన సిబ్బందికి రివార్డు

### -సిపి సునిల్‌దత్

**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** పెనుబల్లి మండలంలో 2019 సెప్టెంబర్ నెలలో జరిగిన ఒక హత్యకేసులో ఆరుగురు నిందితులకు జీవితఖైదు, మరోకరికి ఐదు సంవత్సరాల జైలుశిక్ష విధిస్తూ సత్తుపల్లి కోర్టు తీర్పునిచ్చింది. ఈ కేసు చేధించి సాక్ష్యాదారాలతో సహా నిందితులను పట్టుకుని న్యాయస్థానంలో శిక్షపడేలా చేసిన పోలీసు సిబ్బందిని పోలీసు కమిషనర్ సునిల్‌దత్ అభినందించారు. ఈసందర్భంగా స్థానిక సిపి కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో కేసులో కిలక భూమికగా నిలిచిన సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ముత్తులింగయ్య, ఎస్సై వెంకటేష్, సిఐలు టి.రవికుమార్, కరుణాకర్, ఎస్సై నాగరాజు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ అబ్దుల్‌బాషా, కోర్టు కానిస్టేబుల్ గిరి, హోంగార్డు సురేష్‌బాబులను సిపి అభినందించి రివార్డ్ అందజేశారు.



# బ్లూమింగ్ మైండ్స్‌లో క్రిస్మస్ వేడుకలు

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని బల్లేపల్లిలో గల బ్లూమింగ్ మైండ్స్ సెంట్రల్ స్కూల్, జూనియర్ కళాశాలలో మంగళవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఏసుక్రీస్తు పుట్టిన రోజు సందర్భంగా క్రిస్మస్ పండుగను జరుపుకుంటారని ఆయన తెలిపారు. శాంతి, కరుణ, ప్రేమకు నిర్వచనం ఏసుక్రీస్తు అన్నారు. లోక రక్షణ కొరకు ఏసుక్రీస్తు రక్షకుడిగా ఈ లోకానికి వచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులు పలు సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు. క్రిస్మస్ తాతా వేషధారణలతో చిన్నారులు అలరించారు. క్రీస్తుకు సంబంధించి నాటికను ప్రదర్శించారు. క్రిస్మస్ గీతాలు, నృత్యాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# స్మార్ట్‌కిడ్జ్‌లో క్రిస్మస్ వేడుకలు

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ పండుగలు మత సామరస్యానికి ప్రతీక అన్నారు. క్రిస్మస్ విశిష్టతను, ఏసుక్రీస్తు జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులకు క్రిస్మస్ ట్రీ తయారీ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పాటలు, నృత్యాలతో చిన్నారులు సందడి చేశారు. మేరీ, శాంతాక్లాజ్, షెపర్డ్, వైజ్‌మెన్ వేషధారణలతో విద్యార్థులు అలరించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# రెజొనెన్స్‌లో క్రిస్మస్ వేడుకలు

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలను చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు కొండా శ్రీధర్‌రావు, కొండా కృష్ణవేణిలు మాట్లాడుతూ క్రిస్మస్ ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారన్నారు. సర్వమతాల పట్ల అవగాహణ కలిగి ఉండాలని, శాంతి, క్షమాగుణం, కరుణ,ప్రేమ వంటివి ఏసుక్రీస్తు ఇచ్చిన సందేశాలన్నారు. ప్రతి మనిషి తన జీవితంలో అలవర్చుకుని శత్రువులను సైతం ప్రేమించాలని విద్యార్థులకు వివరించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. క్రిస్మస్ చెట్టుతో, నక్షత్రాల కాంతులతో దేవదూతల వేషధారణలతో విద్యార్థులు ప్రాంగణమంతా క్రీస్తు జన్మస్థలాన్ని తలపించేలా అలంకరించారు. క్రిస్మస్ తాతా వేషధారణ, ఏసుక్రీస్తు, మేరీమాతా వేషధారణలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# క్రిస్మస్ శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/సత్తుపల్లి :** క్రిస్టియన్ సోదర,సోదరీమణులకు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్‌కుమార్. మంగళవారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పాస్టర్స్‌కు హోప్ మినిస్ట్రీస్ సేవా సంస్థ అలవాల కరుణాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన దుస్తులను ఎంఎల్‌ఏ డా.మట్టా రాగమయి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీస్తు చూపిన మార్గంలో నడుస్తూ, సేవాతత్పరతను కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి కమిటీ సభ్యులు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ దోమ ఆనంద్, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, చల్లగుళ్ళ నర్సింహరావు, నరుకుళ్ళ అప్పారావు, పింగళి సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.



# ఆవిర్భావ సభ జయప్రదం కోరుతూ విస్తృత ప్రచారం

**-నగరంలో భారీగా ఫ్లెక్సీల ఏర్పాటు**




**ప్రజాపక్షం/ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ 100వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో జరగనున్న ప్రదర్శన, సభ జయప్రదం కోరుతూ జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. నెల రోజులుగా గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ 99 ఏళ్ల సుదీర్ఘ చరిత్రను నేటి తరానికి వివరిస్తూ సమావేశాలు నిర్వహించారు. గ్రామ, మండల, పట్టణ స్థాయి సమావేశాలను నిర్వహించి ప్రదర్శనకు తరలి రావాలని కోరారు. 26న ఖమ్మం పాత కలెక్టరేట్ నుంచి భక్తరామదాసు కళాక్షేత్రం వరకు జరిగే ప్రదర్శనలో 100వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా 100 మంది ఏఐవైఎఫ్ కార్యకర్తలు అరుణ పతాకాలతో ముందు భాగాన నిలవనున్నారు. ఆ తర్వాత డప్పు, కోలాట దళాలు ప్రదర్శనలో పాల్గొననున్నాయి. భక్తరామదాసులో జరిగే సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పర్స పద్మ, బాగం హేమంతరావు తదితరులు పాల్గొననున్నట్లు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తెలిపారు.




# ఆవిర్భావ సభను జయప్రదం చేయండి

**-మహిళలు పెద్ద సంఖ్యలో తరలిరండి**



**ప్రజాపక్షం/ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా ఈనెల 26న జరిగే ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని రాష్ట్ర సమితి సభ్యురాలు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఏపూరి లతాదేవి కోరారు. కార్మిక, కర్షక, మహిళా హక్కుల కోసం పోరాడుతున్న సిపిఐ శత జయంతి సభకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం మహిళా సమాఖ్య సమావేశం స్థానిక సిపిఐ కార్యాలయంలో పోటు కళావతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏపూరి లతాదేవి మాట్లాడుతూ 1925 కాన్పూర్‌లో ఆవిర్భావించిన భారత కమ్యూనిస్టు పార్టీ అనేక నిర్బంధాలను ఎదుర్కొని ప్రజల హక్కుల కోసం , సంక్షేమం కోసం పనిచేసిందన్నారు. సంపూర్ణ స్వాతంత్ర్యానికి పిలుపునిచ్చి స్వాతంత్ర సంగ్రామంలో కీలక భూమిక పోషించిన సిపిఐ స్వాతంత్ర అనంతరం అనేక హక్కులను సాధించిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తెలంగాణ ప్రజల జీవనగతిని మార్చిందని ఈ పోరాటంలో అనేక వేల మంది అమరులైన నైజాంను గద్దెదించేంత వరకు పోరాటం ఆగలేదన్నారు. మహిళలపై నిత్యం దాడులు పెరుగుతున్న నేపథ్యంలో సంఘటిత మహిళా పోరాటాలు అవసరమన్నారు. మహిళలకు రక్షణగా ఉండే భారత కమ్యూనిస్టు పార్టీ మరింత బలపడాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో మహిళా సమాఖ్య నాయకురాలు సిహెచ్ సీతామహాలక్ష్మి , తాటి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ పిలుపునిచ్చారు. మంగళవారం ఖమ్మం నగరంలోని కొత్తగూడెం సిపిఐ కార్యాలయంలో మాలకొండయ్య అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పగడాల మల్లేష్ పాల్గొని మాట్లాడారు. సిపిఐ పార్టీ ఆవిర్భవించి 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని శత వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా నిర్వహించే వేడుకల్లో సిపిఐ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఆవిర్భావ వేడుకల్లో భాగంగా ఈనెల 26న ఖమ్మం నగరంలోని ఇందిరా నగర్ పర్ణశాల వద్ద పైలాన్ ఆవిష్కరణ, పాత కలెక్టరేట్ నుంచి భక్తరామదాసు కళాక్షేత్రం వరకు రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం భక్తరామదాసు కళాక్షేత్రంలో ఆవిర్భావ సభ జరుగుతుందని ఈ సభకు 14, 15 డివిజన్ల నుంచి సిపిఐ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి స్థాయిలో జరగడం లేదని మల్లేష్ తెలిపారు. సర్వర్ ఇబ్బందుల వల్ల 14, 15 డివిజన్ కొత్తగూడెంలో ఒకవంతు కూడా సర్వే పూర్తి కాలేదని ఆయన తెలిపారు. ఈనెల 25తో సర్వే పూర్తి అవుతుందని సమాచారం ఉందని దానిని పొడిగించాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వన్‌టౌన్ కార్యదర్శి మడుగుల నాగేశ్వరరావు, కంపసాటి వెంకన్న, నర్సింహారావు, శీలం నాగేశ్వరరావు, సిద్దం శ్రీను, రాపోలు ఏడుకొండలు, ఎల్లమ్మ, లక్ష్మి , భిక్షం తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

**-విఆర్‌వోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు**




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రాష్ట్ర రెవెన్యూ చరిత్రలో భూభారతి ఓ మైలురాయిగా నిలుస్తుందని నూతన చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఈ సందర్భంగా పూర్వ విఆర్‌వోల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు తెలిపారు. మంగళవారం టిటిడిసి భవనంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో గ్రామ రెవెన్యూ వ్యవస్థ రద్దు కావడంతో రెండున్నర ఏళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా 5,139 మంది విఆర్‌వోల కుటుంబాలు మానసిక వేదనకు గురయ్యారన్నారు. తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విఆర్‌వోలను రెవెన్యూలోకి ఆప్షన్ పద్ధతిలో తీసుకుంటూ నిర్ణయించడం చరిత్రలో ఓ మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి విఆర్‌వోల కుటుంబాలు జీవితాంతం రుణపడి ఉంటాయని ఆయన తెలిపారు. గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతంతో పాటు రాష్ట్రంలో ఉన్న 70 లక్షల మంది రైతుల భూ సమస్యలను పరిష్కారం చేసేవిధంగా చట్టంలో రూపకల్పన చేయడం, ఆప్షన్ విధానం మండల, డివిజన్, జిల్లా స్థాయిలో అవకాశం కల్పించడంతో చిన్న, సన్నకారు, మధ్యతరగతి, దళిత, గిరిజన రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నూతన భూభారతి చట్టాన్ని తీసుకు వచ్చిన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, సిసిఎల్‌ఏ ప్రిన్సిపాల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ టి ఉద్యోగ జేఏసి ఛైర్మన్ లచ్చిరెడ్డి, తదితరులకు సంఘం తరుపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు చీమల నాగేంద్రబాబు, బంకా కృష్ణ, షేక్ జానిమియా, వజ్జా రామారావు, చర్ల శ్రీనివాస్, దరావత్ భాస్కర్,కిషోర్, నెల్లూరు లవన్‌కుమార్, బంకా భాస్కర్, శ్రీవాణ, మల్లీశ్వరి, వాంకుడోత్ వెంకన్న, వస్రం, బాలరాజు, నాగేశ్వరరావు, నాగుల మీరా, పూర్వ విఆర్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ప్రదర్శన, సభను జయప్రదం చేయండి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం



**ప్రజాపక్షం/ఖమ్మం :** సిపిఐ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 26న జరిగే ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం విజ్ఞప్తి చేశారు. ఖమ్మం నగరంలో ప్రదర్శన జయప్రదం కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా సలాం మాట్లాడుతూ 99 సంవత్సరాలుగా ప్రజల సంక్షేమం, హక్కుల కోసం కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర పాలకులు ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బిజెపి నేతల వైఖరి ప్రజలకు అవగతమవుతుందని అంబేడ్కర్ పై అనుచిత వ్యాఖ్యల వెనుక బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రోద్బలం ఉందని సలాం ఆరోపించారు. రాష్ట్రంలో పుష్ప 2 సినిమా ఘటన చుట్టూ రాజకీయాలను తిప్పే ప్రయత్నం చేస్తున్నారని ఇది సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివరెడ్డి, నాయకులు నూనె శశిధర్, ఎస్‌కె చానా, జ్వాలా నర్సింహారావు, సతీష్‌రెడ్డి, శేఖర్‌నాయక్, రెహ్మాన్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య టెక్నోలో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు



**ప్రజాపక్షం/ సత్తుపల్లి :** పట్టణంలోని పోస్టాఫీస్ రోడ్డులో గల చైతన్య టెక్నో స్కూల్లో మంగళవారం ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రిన్స్‌పాల్ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రేమాతత్వం, క్షమాగుణం గురించి విశ్వమానవాళికి ప్రబోదించిన క్రీస్తు జన్మదినం సందర్భంగా పాఠశాలలో వేడుకలు నిర్వహించామన్నారు. వేడుకలలో విద్యార్థులు శాంటాక్లాజ్, ఏంజిల్ వేషాదారణలో ప్రత్యేక ప్రదర్శనలతో అలరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సుజాత, రాకేష్, రవికుమార్, యేసుబాబు, అద్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన



**ప్రజాపక్షం/కొణిజర్ల :** మండల పరిదిలోని తనికెళ్లలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే కార్యక్రమాన్ని మంగళవారం డిఎల్‌పిఓ రాంబాబు, కొణిజర్ల మండల అభివృద్ధి అధికారి ఏ రోజారాణి పరిశీలించారు. సిబ్బంది రోజుకు ఎన్ని ఇండ్లు సర్వే చేస్తున్నారు. ఎక్కువ ఇండ్లు సర్వే చేయకపోవడానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. సర్వర్ బిజీగా ఉండటం వలన ఎక్కువ ఇండ్లు సర్వే చేయలేకపోవడాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. సర్వర్ సరిగా పనిచేయకపోవడంతో త్వరిగతగతిన సర్వే జరగడంలేదు. దీంతో ఆ ప్రదేశంలో కాకుడం వేరొక ప్రదేశంలో సర్వే చేయమని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవికుమార్, ఈసీ సునీల్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల బస్సుయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మం రూరల్ మండలం జలగంనగర్‌లో సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల బస్సుయాత్ర పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్లపల్లి మోహన్‌రావు మాట్లాడుతూ...2023 సెప్టెంబర్‌లో ఆశా వర్కర్స్ చేపట్టిన సమ్మెకు సంఘీభావంగా పీసీసీ అధ్యక్షుడు హోదాలో తమ ప్రభుత్వం రాగానే సమస్యలను పరిష్కరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. కానీ సంవత్సరం గడుస్తున్నప్పటికీ హామీ అమలు చేయకపోవడం బాధాకరమాన్నరు. కావున మరోమారు ఆశా కార్యకర్తలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం బస్సు యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా నాయకులు మాచర్ల సుభద్ర, మండల నాయకులు డి. మమత, నాగమణి, అర్వపల్లి శ్రీనివాస్‌రావు, ఏర్పుల శ్రీనివాస్‌రావు, కొండం కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్స్‌కు బట్టల పంపిణీ



**ప్రజాపక్షం/ సత్తుపల్లి :** సెమీ క్రిస్మస్ పర్వదినం సందర్భంగా నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ అలవాల కరుణాకర్, హోప్ మినిస్ట్రీస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని పాస్టర్స్‌కి నూనత వస్త్రములను రాష్ర్టట కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. మంగళవారం సంగరేణి కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన డా.మట్టా దయానంద్ పాస్టర్స్‌కి బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యన మాట్లాడుతూ క్రీస్తు చూపిన దైవ మార్గంలో అందరూ నడవాలని, మంచి పనులు చేస్తూ, పదిమందికి సహాయం చేసే సేవా గుణాన్ని అందరూ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు గాదే చెన్నకేశవరావు. కమల్‌పాషా. పింగళి సామ్యేల్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా హ్యాపీకిడ్స్‌లో సెమీ క్రిస్మస్



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలంలోని వరంగల్‌క్రాస్‌రోడ్డులో గల హ్యాపీకిడ్స్ స్కూల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు ప్రిన్సిపల్ ఉమాప్రదీప్, దుర్గాప్రభాకర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి సంబరాలను అట్టహాసంగా జరుపుకున్నారు. చిన్నారులు ధరించిన శాంటాక్లాజ్, ఏంజెల్ వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పండుగ వాతవారణం ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు ఆశాజ్యోతి, శారద, కళ్యాణి, అమూల్య, వినోద, రజిని, శిరీష, సంధ్యారాణి, రాజేశ్వరి, అనూష, మమత, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సిఎస్ఐఆర్‌లో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం



**ప్రజాపక్షం/మణుగూరు:** హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ లో ఐటిఐ పూర్తి చేసిన వారికి ఉద్యోగాల కోసం దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు మణుగూరు ఐటిఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐటిఐలో ఎలక్ట్రిషన్, ఫిట్టర్, ఇన్స్ట్రుమెంట్ మెకానిక్, లేబరేటరీ అసిస్టెంట్, ఆరెండేసి, ఎంఎంవి, డ్రాట్స్మన్ సివిల్ కోర్సులు పూర్తి చేసిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన వారు ఆన్లైన్లో తమ దరఖాస్తులను అందజేయాలన్నారు. పూర్తి వివరాల కోసం http://www.iict.res.in వెబ్సైటు లో చూసుకోవాలని తెలిపారు. ఈ నెల 26 లోగా తమ దరఖాస్తులను ఆన్లైన్లో అందజేయాలన్నారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు : కొత్వాల



**ప్రజాపక్షం/పాల్వంచ:** ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని క్రిస్టయన్ సోదరులకు రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు క్రిష్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహానికి వచ్చిన ఆర్‌సిఎం చర్చి ఫాదర్ విజయరావు, చర్చి నిర్వాహకులు ఆయనకు క్రిష్టమస్ గిఫ్ట్ ఇచ్చారు. అనంతరం కొత్వాల ఆరోగ్యమాత చర్చికి వెళ్లి ఫాదర్ విజయరావును శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా వారికి కొత్వాల క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్‌సిఎం చర్చి సిస్టర్ మరియా, నిర్వాహకులు చిన్నప్ప, గుర్రం రవి, బొజ్జ రమేష్, పి ప్రకాష్, జాబి, థామస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న తహశీల్దార్



**ప్రజాపక్షం/కరకగూడెం:** కరకగూడెం మండల కేంద్రంలో దైవజనులందరి సహకారంతో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన క్రిస్మస్ విందు వేడుకల్లో కృపా సీయోను ప్రార్థనా మందిరంలో కరకగూడెం తహశీల్దార్ నాగ ప్రసాద్ పాల్గొని క్రైస్తవ సోదర సోదరీ మణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా క్రిస్మస్ వేడుకలు ప్రత్యేకంగా తహశీల్దార్ కేక్ కట్ చేసి మరొకసారి క్రైస్తవులకు క్రీస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కరకగూడెం మండల పాస్టర్స్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ఆర్ఐ కృష్ణ, ప్రసాద్ సిబ్బంది పాస్టర్లు, కరకగూడెం మండల అధ్యక్షులు ఇర్పశంకర్ పాల్, సెక్రెటరీ పోగు కోటయ్య, ట్రెజరర్ ఈసం ఇస్సాకు, తోకల కొర్నేలీ, మాలాకి సీమోను, యాకొబు, సంఘస్తులు, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

## తాటిగూడెం గ్రామపంచాయతీ నూతన కార్యాలయం ప్రారంభం

**ఎమ్మెల్యే పాయంకి**
**ఘన స్వాగతం పలికిన తాటిగూడెం గ్రామ ప్రజలు**





**ప్రజాపక్షం/కరకగూడెం:** కరకగూడెం మండలం తాటిగూడెం గ్రామంలో రూ. 20 లక్షల అంచనాతో నూతనంగా నిర్మించిన తాటిగూడెం గ్రామపంచాయితీ కార్యాలయాన్ని మంగళవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం గ్రామపంచాయితీ కార్యాలయానికి స్థలాన్ని డొనేట్ చేసిన కొమరం వెంకటమ్మ, కొమరం సత్యవతి, కొమరం విజయ లను శాలువాతో సన్మానించారు. అనంతరం అన్ని శాఖల ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. విద్య, వైద్యం, రెవెన్యూ, ఇరిగేషన్, ఎలక్ట్రికల్, ఫారెస్ట్, వ్యవసాయ శాఖ, అంగన్‌వాడి ఇలా అనేక ప్రభుత్వ శాఖ అధికారులతో గ్రామస్తుల సమక్షంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి పలు సమస్యలపై చర్చించి గ్రామస్తుల సమక్షంలోనే వాటిని పరిష్కరించారు. ఈ సందర్భంగా పాయం మాట్లాడుతూ తెలంగాణలో ప్రజాపాలన ప్రభుత్వం వచ్చిందని గ్రామంలో మౌలిక వసతులు కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తుందని తెలిపారు. నన్ను ఎన్నికలలో ఆశీర్వదించి గెలిపించిన నా ప్రజలకు ఎటువంటి సమస్య రాకుండా కృషి చేస్తానని తెలియజేశారు. ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, కరకగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇక్బాల్ హుస్సేన్, తాజా మాజీ ఎంపిటీసీలు, సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం

## ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాలను జయప్రదం చేయండి

**-డిసెంబర్ 26, 27 తేదీల్లో భద్రాచలంలో రెండు తెలుగు రాష్ట్రాల సెమినార్**
**-వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ జడ్పీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర**



**ప్రజాపక్షం/మణుగూరు:** ఆదివాసి హక్కుల కోసం చట్టాల కోసం 1974 లో ఏర్పడిన జాతీయ ఆదివాసి గిరిజన సంఘం గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను డిసెంబర్ 26, 27 తేదీల్లో భద్రాచలంలో నిర్వహించనున్నట్లు పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ జడ్పీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన అభ్యుదయ సంఘం, గిరిజన విద్యార్థి సంఘం పోరాటాల, ఉద్యమాల ఫలితంగా ఆదివాసి హక్కులు, చట్టాలు ప్రజల్లో చైతన్యం ఏర్పడ్డాయని దాని ఫలితంగానే జీవో 3 ద్వారా వందలాది, వేలాది మంది ఉద్యోగాలు పొందారని, అదే విధంగా భూ బదలాయింపు నిషేధ చట్టాలైన 1/59, 1/70, అటవి హక్కుల గుర్తింపు చట్టం 2006, పేసా చట్టం ద్వారా ఆదివాసులు లబ్ధి పొందాలని ప్రభుత్వం రాబోయే రోజుల్లో ఆదివాసులు మెరుగైన అభివృద్ధి కోసం తోడ్పాలని అలాగే గిరిజన ఇసుక సొసైటీల పై జరుగుతున్న అన్యాయాలపై, బిటిపిఎస్ భూ నిర్వాసితులకు, సీతారామ ప్రాజెక్టు, పోలవరం ప్రాజెక్టుల భూ నిర్వాసితులపై జరిగిన అన్యాయంపై చర్చ సమావేశం కలదు. కావున ఈ సమావేశానికి ఆదివాసీ ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఉద్యమ సంఘాలు, ఉద్యోగ సంఘాలు, విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని డిసెంబర్ 26, 27 తేదీల్లో జరిగే సెమినార్ ను జయప్రదం చేయాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క, అతిధులుగా ఆదివాసి ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం భద్రాద్రి జిల్లా అధ్యక్షులు వజ్జ నరసింహారావు దొర, భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గొగ్గల ఆర్కే దొర, భద్రాచలం డివిజన్ నాయకులు సోయం శుక్రామ్, పినపాక మండల అధ్యక్షులు కొమరం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన అవార్డు గ్రహీత వెంకట రమేష్

**-అభినందించిన కేఎల్ఆర్ విద్యాసంస్థల ఛైర్ పర్సన్ కె నాగమణి**




**ప్రజాపక్షం/పాల్వంచ టౌన్ :** పాల్వంచ కేఎల్ఆర్ విద్యా సంస్థలలో పని చేస్తున్న పి వెంకట రమేష్‌కు అత్యంత విదవ్యా సలహాదారుగా అవార్డుతో గౌరవింపబడ్డారు. ఆసియా టుడే మీడియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ప్రతిష్టాత్మకమైన మోస్ట్ ఎడ్మిరడ్ అకాడమిక్ అడ్వైజర్ అవార్డు లభించింది. డిసెంబర్ 21న హైదరాబాద్‌లోని తాజ్ డెక్కన్‌లో జరిగిన ప్రైడ్ ఆఫ్ నేషనల్ అవార్డ్స్ 2024 వేడుకలలో ఈ అవార్డును తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి తెలంగాణ అధ్యక్షులు, ఎంపీ బంగారు లక్ష్మ ణ్, పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, రఘు నందన్‌రావులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఏ లెగసి ఆఫ్ ఎక్సెన్స్ ఇన్ అకాడమిక్ గైడెన్స్‌గా పి వెంకటరమేష్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ఇంజనీరింగ్ కళాశబూలలో ఆదర్శప్రాయమైన సేవలను అందించారు. ఆసియా టుడే ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఈ గుర్తింపు, అతని అచంచలమైన నిబద్ధత అంకితభావం, అకాడమిక్ ల్యాండ్ స్కేప్‌పై గణనీయమైన ప్రభావాన్ని గుర్తించి అకాడమిక్ స్కేప్‌పై గణనీయమైన ప్రభావాన్ని గుర్తించి అకాడమిక్ ఎక్సలెన్స్‌లో నిజమైన నాయకుడిగా అతనిని గౌరవించినది. ఈసందర్భంగా కేఎల్ఆర్ విద్యాసంస్థల ఛైర్ పర్సన్ కె నాగమణి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఘనంగా రైతు దినోత్సవం వేడుకలు



**ప్రజాపక్షం/పాల్వంచ:** పాల్వంచ పట్టణానికి చెందిన కాంట్రాక్ట్ కాలనీ నందు గల శ్రీ శ్రీచైతన్య టెక్నో స్కూల్ లో సోమవారం రైతు దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రమ్య రైతుల యొక్క గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించి పాఠశాలకు విచ్చేసిన విద్యార్థులు రైతులను ఘనంగా సన్మానించారు. అనంతరం నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ నందు పాల్గొని ఆరవ తరగతికి చెందిన కె లోహిత బ్రాంచ్ మెడల్, కె ప్రణవి సిల్వర్ మెడల్, 5వ తరగతి చెందిన రష్మీ సిల్వర్ మెడల్ సాధించగా ప్రత్యేకంగా వారిని అభినందించారు. ఈసందర్భంగా క్రిస్టమస్ వేడుకలు కూడా ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రతిపాదన రమ్య, ఇంచార్జ్ నాగబాబు, ప్రైమరీ ఇన్‌చార్జ్ రేణుక, పిఈటి కోటేశ్వరరావు, పూర్ణిమ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఐ శతవసంతాల వేడుకలను జయపద్రం చేయండి

**-డిసెంబరు 26న పాల్వంచలో సీపీఐ ఎర్ర కవాత్**
**-ప్రజాబలంతోనే వందేళ్ల మనగలిగాం**
**-కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ప్రతి ఇంటిపై జెండా ఎగర వెయ్యాలి**
**-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం**




**ప్రజాపక్షం/పాల్వంచ:** సీపీఐ శతవసంతాల వేడుకలను జయపద్రం చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో శతవసంతాల వేడుకల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 26 నాటికి పార్టీ వందేళ్ల సందర్భంలో గ్రామ గ్రామాన, బస్తిలలో వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించి పార్టీ చరిత్రను, త్యాగాలను ప్రజలకు వివరించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. సీపీఐ శతవసంతాల సందర్భంగా డిసెంబర్ 26న పాల్వంచ పట్టణంలో ఎర్ర కవాత్‌తో భారీ ప్రదర్శన, పాండురంగపురం పంచాయితీ పరిధిలో 100 సంవత్సరాల పైలాన్, పార్టీ సీనియర్ నాయకులు అమరజీవి ఎర్రగడ్డ సత్యనారాయణ స్మారక స్థూపం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సీపీఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని పురుద్ఘాటించారు. డిసెంబర్ 26న ప్రతి కార్యకర్త కుటుంబ సభ్యులతో కలిసి ఇంటిపై సీపీఐ జెండాలు ఆవిష్కరించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందరరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, డీ సుధాకర్, వీ పద్మజ, ప్రజాసంఘాల నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావ్, శనగారపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, మన్నెం వెంకన్న, వైఎస్ గిరి, అన్నారపు అశోర్, శ్రీను, అల్లి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పంటను దోచుకునేందుకే నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానం

**రైతు వ్యతిరేక నల్ల చట్లాను దొడ్డిదారిన అమలు చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర**





**ప్రజాపక్షం/వైరా:** రైతులు పండించిన పంటలకు కనీసం మద్దతు ధర చట్టం చేయకుండా మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులు దోచుకునేందుకు వీలుగా కేంద్ర నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని తీసుకొచ్చిందని, ఇది దేశ వ్యవసాయానికి వాస్తవ సాగుదారులకు ప్రజలకు ఎంతో హానికరమని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మంగళవారం సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కెఎం) పిలుపు మేరకు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా రింగు రోడ్డు సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్లేకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన చేపట్టి నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రాలను దగ్ధం చేసి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక 3 నల్ల చట్టాలను అమలు చేయమని కనీస మద్దతు ధర చట్టం చేస్తామని హామీ ఇచ్చి ఆచరణలో దొడ్డిదారిన అవే నల్ల చట్టాల అమలుకు పూనుకుంటున్నారని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానమని, కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారరులకు వ్యాపారులకు మార్కెట్ వ్యవస్థను అప్పగించడమే వారి ఉద్దేశ్యమని తద్వారా ప్రస్తుత ప్రభుత్వ మార్కెట్ వ్యవస్థను నీరగార్చి రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను అప్పనంగా దోచుకోవడానికి వీలు కల్పించడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. గత చారిత్రాత్మక రైతాంగ ఉద్యమ బాటలో ఢిల్లీ సరిహద్దులో ఉద్యమం ప్రారంభమైందని అట్టి రైతాంగ ఉద్యమంపై నిర్బంధాన్ని ప్రయోగిస్తూ రైతు ఉద్యమకారులను అరెస్ట్ చేసి అక్రమ కేసులు పెట్టి జైల్లోకి పంపారని ఎన్‌కెఎం జాతీయ నాయకుడు జగత్‌సింగ్ దల్లైవాల 29 రోజులుగా అమరణ నిరాహార దీక్ష చేస్తూ చావు బ్రతకులు మధ్య కొట్టుమిట్టాడుతున్న కనీసం రైతు సంఘాలతో చర్చలు జరపాలనే స్పృహ కేంద్ర ప్రభుత్వానికి లేకపోవడం ఆవేదన కలిగిస్తుందని, ఇప్పటికైనా రైతు వ్యతిరేక విధానాలకు స్వస్తి పలికి రైతుల పంటలకు కనీస మద్దతు ధర చట్టాన్ని చేసి ఉత్పత్తి ఖర్చులను తగ్గించి దేశాన్ని కాపాడాలని లేకపోతే రైతాంగ ఉద్యమం క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, బాణాల శ్రీనివాసరావు, తోట నాగేశ్వరరావు, మాజీ ఎంపిపి బొంతు సమత, మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, పైడిపల్లి సాంబశివరావు, యనమద్ది రామకృష్ణ, మాడపాటి మల్లికార్జున్,మ ల్లెంపాటి ప్రసాద్, వడ్డమూడి మధు తదితరులు పాల్గొన్నారు.

## నూతన అంబులెన్స్‌ను ప్రారంభించిన పాయం



**ప్రజాపక్షం/కరకగూడెం:** కరకగూడెం మండల పరిధిలోని ప్రాథమిక వైద్యశాలలో నూతన 102, అంబులెన్స్‌లను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డిఎంహెచ్‌ఓ భాస్కర్ నాయక్‌లు జెండా ఊపి ప్రారంభించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కారం మధు ఎమ్మెల్యేకి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ఆసుపత్రికి అంబులెన్స్ కేటాయించాలంటే గత ప్రభుత్వం ద్వారా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో, తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యం కోసం ఎలాంటి ఇబ్బందులు పడకుండా, ఏదైనా ప్రమాదానికి గురైతే వెంటనే ఆసుపత్రికి వెళ్లే విధంగా అంబులెన్స్ లను కేటాయించారని తెలిపారు. ప్రైవేట్ హాస్పిటల్‌లకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు అన్ని రకాల మెరుగైన వైద్యం అందిస్తూ, గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు కూడా మెరుగైన వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వైద్య అవసరం వచ్చిన ఇతర ప్రాంతాలకు, ఇతర రాష్ట్రాలకు, వెళ్లే అవసరం లేకుండా మన ప్రాంతంలోనే మెరుగైన వైద్యం అందించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌ఓ భాస్కర్ నాయక్, కరకగూడెం ఎమ్మార్వో నాగ ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ కారం మధు, కరకగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇక్బాల్ హుస్సేన్ , తాజా మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిభా బాలికల పాఠశాల విద్యార్థుల నిరసన




**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** ఆళ్లపల్లి కస్తూరిబా పాఠశాల నందు ఉపాధ్యాయులు సమ్మె 14 రోజులుగా జరుగుతుంది. ఉపాధ్యాయుల సమ్మె చేయడంతో విద్యార్థుల పరిస్థితి దయనీయంగా మారిందని, సెల్ఫ్ బోధన చేసుకుంటూ పాఠశాల ఆవరణలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని విద్యార్థులు నిరసన తెలిపారు. ఈసందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా నాయకులు హరికృష్ణ మాట్లాడుతూ వెంటనే ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి, విద్యార్థులకు బోధన అందించే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు.

## లకావత్ తార్యని పరామర్శించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మండల పరిధిలోని అంజనాపురం గ్రామానికి చెందిన జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ లకావత్ వెంకటేశ్వర్లు తండ్రి లకావత్ తార్య గత కొన్ని రోజుల నుండి మంచానికే పరిమితమై అనారోగ్యంతో తీవ్రంగా బాధపడుతున్నారు. ఈవిషయం తెలుసుకొని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావ్, ఆయన సతీమణి ప్రవీణ కుటుంబ సమేతంగా వారి స్వగ్రామమైన అంజనాపురంలో పరామర్శించి, వారికి మనోధైర్యం కల్పించారు. ఈకార్యక్రమంలో లకావత్ వెంకటేశ్వర్లు, లకావత్ వాలియా, మునావత్ ముని, బాధవత్ లాల, లకావత్ చంద్రు, లకావత్ పవన్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ తత్కాల్ అడ్మిషన్స్‌కు దరఖాస్తుల ఆహ్వానం



**ప్రజాపక్షం/పాల్వంచ టౌన్:** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో 2025 ఏప్రిల్, మే నెలలో నిర్వహించే వార్షిక పరీక్షలకు సంబంధించి అడ్మిషన్స్ పొందగోరే అభ్యర్థులు తత్కాల్ ద్వారా అడ్మిషన్స్‌ను డిసెంబర్ 30వ తేదీ వరకు పొందవచ్చునని స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ ఏఐ కోఆర్డినేటర్ జి భాస్కర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరమునకు ఇదే చివరి అవకాశమని, వార్షిక పరీక్షలకు కేవలం నాలుగు నెలల సమయం మాత్రమే ఉన్నదని, ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గతంలో అడ్మిషన్స్ పొందిన వారికి ఆదివారము, ఇతర సెలవు దినములలో తరగతులు నిర్వహించబడుతున్నాయని, అభ్యర్థులు వాటిని సద్వినియోగం చేసుకొని ఉత్తీర్ణులు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు 9866806532 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## గ్రామ సభలో పాల్గొన్న రమేష్ రాథోడ్



**ప్రజాపక్షం/పాల్వంచ టౌన్:** మండల పరిధిలోని పాండురంగాపురం తండా గ్రామ పంచాయితీలో పెసా చట్ట గ్రామ సభ నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి కాళి ఆధ్వర్యంలో జరిఇంది. ఈకార్యక్రమానికి అతిథిగా గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపకులు రమేష్ రాథోడ్ హాజరై, మాట్లాడుతూ చట్టాలు ఎన్ని ఉన్నా అమలు చేసే అధికారి సక్రమంగా అమలు జరిపినప్పుడే ఆ చట్టానికి ఉన్నా లక్ష్యం నెరవేరుతుందనీ, బడుగుల కోసం, ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన 5వ షెడ్యూల్డ్ ఏరియాలో పంచాయితీలు అమలులో వచ్చిన చట్టం, చేసిన చట్టాలను అవగాహన చేసుకోవాలని, వాటి కోసం ఇలాంటి గ్రామ సభ ద్వారా అవగాహన చేసుకోవాలని కోరారు. ఈసందర్భంగా పంచాయితీ కార్యదర్శి కాళి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే ప్రతి పోగ్రామ్ మీ ముందుకు తీసుకొని వస్తానని, అలాగే అన్నీ చట్టాల పట్లా కనీస అవగాహన కల్గి ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో బానోతు మంగ్య, గుగులోత్ కిషన్, రాజేంద్రప్రసాద్, గ్రామ పంచాయితీ పెసా మొబిలైజర్ ఇస్లావత్ లాలు పాల్గొన్నారు.

## లకావత్ లక్ష్మి మృతి పట్ల సంతాపం



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు మాతృమూర్తి లకావత్ లక్ష్మి మంగళవారం మధ్యాహ్నం మృతిచెందారు. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ దంపతులు, కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్ తదితరులు లక్ష్మి పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. బుధవారం జూలూరుపాడు మండలం, మాచినేనిపేట తండా గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుమారుడు లకావత్

# ప్రజల అవసరాల మేరకు అభివృద్ధి

**-అభివృద్ధి పనులకు మంత్రి తుమ్మల శంకుస్థాపన**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** గ్రామాల్లో ప్రజల అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రఘునాథపాలెం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి ఉపాధి హామీ నిధులతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. దొనబండ గ్రామంలో రూ. 58 లక్షలు, ఈర్లపుడి గ్రామంలో రూ. 1.08 కోట్లతో, కొర్లబోడుతండాలో రూ.16 లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈర్లపుడి గ్రామంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు గ్రామస్తులు మంగళహారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న అటవీ భూముల్లో ప్రజలకు ఉపాధి లభించేలా, అటవీ భూముల్లో మొక్కలు నాటించే కార్యక్రమం చేపట్టాలన్నారు. గ్రామంలో స్మశానవాటిక కోసం అవసరమైన స్థలాన్ని గుర్తించాలని తహసీల్దార్, ఎఫ్ఆర్ఓకు సూచించారు. గ్రామంలో అవసరమైన విద్యుత్ పోల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. గ్రామంలో కమ్యూనిటీ హాల్‌తో పాటు అందులో గ్రంథాలయం ఏర్పాటు చేసుకోవాలని అందుకు అవసరమైన స్థల ఎంపిక, నిధులు మొదలగు వివరాలను అందించాలన్నారు. కొర్లబోడుతండా గ్రామ పంచాయతీ భవనానికి ప్రహరీ గోడ నిర్మించాలని, అంగన్‌వాడీ భవనానికి, లింక్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలన్నారు. గ్రామాల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. అదనపు కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు ఉన్న అవసరాలను దశల వారీగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పంచాయతీ దగ్గర అందుబాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేసుకుని అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఈవో దీక్షారైనా, ఖమ్మం ఆర్డీవో జి.నర్సింహారావు, తహసీల్దార్ లూథర్ విల్సన్, వివిధ శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శతజయంతి ఉత్సవాల ర్యాలీని జయప్రదం చేయండి : దండి



**ప్రజాపక్షం/కొణిజర్ల :** సిపిఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఈనెల 26 న ఖమ్మంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని ఈ ర్యాలీలో అధికసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్ తెలిపారు. తనికెళ్ల గ్రామంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ర్యాలీ అనంతరం ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించే భారీ సభకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఎర్రజెండా ఆధ్వర్యంలో పేదప్రజల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం కమ్యూనిస్టుల అవసరం పెరిగిందని కమ్యూనిస్టులు లేకుంటే పేద ప్రజల సమస్యలు పరిష్కారం కావని పదవులు ఉన్నా లేకున్నా నిత్యం పేదప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఐ తనికెళ్ల గ్రామశాఖ కార్యదర్శి యాసా వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు యర్రా బాబు, పిరి రావు, తోట రామాంజనేయులు, కవిడ వీరభద్రం, విశ్రాంత ఉపాధ్యాయసంఘం నాయకులు కొనపర్తి విష్ణుమూర్తి పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు వద్దిరాజుకు ఆహ్వానం



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మం గ్రానైట్ మార్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు మంగళవారం ఆహ్వానం లభించింది. ఈనెల 29వ తేదీన ఖమ్మంరూరల్ మండలం నాయుడుపేట చౌరస్తాలోని పీవీ ఆర్ ఫంక్షన్‌హాల్‌లో నూతన సంవత్సరం 2025డైరీ, క్యాలండర్ ఆవిష్కరణ నేపథ్యంలో ఖమ్మంనగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రముఖులు వెంపటి ఉపేందర్, ఎస్‌కే జానీ, నవీన్‌కుమార్, ఫణిశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

# సిఎస్‌సి సేవలను పకడ్బందీగా అందించాలి

**-అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** కామన్ సర్వీస్ సెంటర్ (సిఎస్‌సి) వాహన సేవలను పకడ్బందీగా అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి ఖమ్మంజిల్లాకు కేటాయించిన సిఎస్‌సి వాహనాన్ని ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా కామన్ సర్వీస్ సెంటర్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. దీని ద్వారా ప్రజలకు వివిధ సంక్షేమ పథకాలు, విద్య, వైద్య, ఉపాధి, ఈమెబిలిటి, గ్రామీణ ఈ స్టోర్, న్యాయ సేవలు, పర్యాటక, వ్యవసాయ సహకారం, ఇతర రంగాలకు సంబంధించిన సేవలు ప్రజలకు నేరుగా ఉచితంగా అందించేందుకు వీలుపడుతుందన్నారు. దేశంలో ఇప్పటి వరకు స్థానిక పారిశ్రామికవేత్తలచే రూ.5.5 లక్షల కామన్ సర్వీస్ సెంటర్‌లు పనిచేస్తున్నాయన్నారు. వీటి ద్వారా స్థానికంగా ఉపాధి అందడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఈ సేవలు అందుతున్నాయని తెలిపారు. డిజిటల్ ఇండియా కామన్ సర్వీస్ సెంటర్ ప్రాజెక్టును దేశ వ్యాప్తంగా 10 జిల్లాలోని 4740 గ్రామ పంచాయతీల్లో మెరుగైన సేవలు, మౌలిక సదుపాయాలు ఈ గవర్నమెంట్ సర్వీస్ ఇండియా లిమిటెడ్ ద్వారా అమలు చేయడానికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఖమ్మంజిల్లాను దీనికి ఎంపిక చేశారని ఈ పథకం క్రింద కామన్ సర్వీస్ సెంటర్ ఈ గవర్నెన్స్ లిమిటెడ్ ద్వారా జిపిఎస్ ఉన్న వాహనం ద్వారా ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌వో రాజేశ్వరి, ప్రాజెక్టు జిల్లా కో ఆర్డినేటర్ షేక్ ఫయాజ్, ఈడిఎం దుర్గాప్రసాద్, జిల్లా మేనేజర్ పి. సురేష్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ శుభాకాంక్షలు : బొర్రా రాజశేఖర్



**ప్రజాపక్షం/వైరా:** ప్రజలందరూ క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్‌చైర్మన్ బొర్రారాజశేఖర్ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సాటి మనుషుల పట్ల శాంతి ప్రేమ దయ కరుణ సోదరి భావం మానవత్వం ఆపదలో ఉన్న వారికి అండగా ఉండటం అనేది ప్రభువు యేసుక్రీస్తు యొక్క సందేశం అని ఆయన గుర్తుచేశారు. ప్రతిఒక్కరూ కుటుంబ సభ్యులతో క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని బొర్రా రాజశేఖర్ అన్నారు.

# సిపిఐ శతవసంత వేడుకలను జయప్రదం చేయండి

**- రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా**



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంనగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో రేపు ఉదయం 11గంటలకు ప్రారంభం కానున్న సిపిఐ పార్టీ శతవసంత వేడుకలను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఖమ్మంరూరల్ మండలం గొల్లగూడెం గ్రామంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తాడిత, పీడిత ప్రజల పక్షాన అండగా నిలుస్తూ 100వసంతాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. అటువంటి చరిత్ర కలిగిన పార్టీ వేడుకలో పాల్గొనటం ప్రతి ఒక్క కార్యకర్త అదృష్టంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం నాయకులు మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డి, వరంగల్‌క్రాస్‌రోడ్డుశాఖ కార్యదర్శి వెంపటి సురేందర్, గొల్లగూడెం శాఖ కార్యదర్శి బట్టా బాబు, గ్రామ నాయకులు కాకనబోయిన నరసయ్య, మాలాది తిరపయ్య, రవి, సిద్ధయ్య, అంగడాల పెద్ద వెంకన్న, శ్రీను, పల్లెబోయిన తిరపయ్య, సత్తి ఉప్పలయ్య, పేరం రవి, లక్ష్మణ్, నాగేశ్వరరావు, అప్పారావు, రామాంజనేయులు పాల్గొన్నారు.

# గరికపాడులో సిసి రోడ్లకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం గరికపాడులో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ఆదేశాలతో మంజూరైన రూ.64లక్షలతో సిసి రోడ్డు అభివృద్ధి పనులకు మంగళవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి గ్రామ ప్రజలతో కలిసి శంకుస్థాపన చేశారు. గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, దొడ్డా పుల్లయ్య, బోళ్ల గంగారావు, పల్లపు కొండలు, పమ్మి అశోక్, శీలం సురేందర్‌రెడ్డి, గడిపూడి రామకృష్ణ, గోసు రాధాకృష్ణ, రేమల్లె దావీదు, బలూరి కృష్ణారెడ్డి, తేళ్లూరి విజయరావు, మాగంటి తిరుపతిరావు, గ్రామ సెక్రటరీ సురేష్‌బాబు, ఎంఈవో తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/వైరా:** డిసెంబర్26న భక్తరామదాసు కళ్యాణ మండపం ఖమ్మంలో జరిగే సిపిఐ 100 సంవత్సరాల వేడుకను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శియామాల గోపాలరావు పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భావించి 100 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా 100 సంవత్సరాల్లో ఎంతోమంది నిరుపేదలను భూమి లేని బడుగు బలహీన వర్గాలకు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ దళిత వర్గాలకు సిపిఐ అండగా ఉండి ఎంతోమంది నిరుపేదలను ఆదుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాలు ఖమ్మంలో జరుగుతున్న సందర్భంగా విజయవంతం చేయాలని గోపాలరావు కోరారు.

# క్రిస్మస్‌ను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**- చర్చిలకు, పాస్టర్లకు స్వీట్లు పంపిణీ సండ్ర**

**ప్రజాపక్షం/ తల్లాడ :** క్రైస్తవులందరూ క్రిస్మస్ పర్వదినాన్ని ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆకాంక్షించారు.మంగళవారం తల్లాడలోని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి స్వగృహం నందు జరిగిన కార్యక్రమంలో మండలంలోని ఉన్న అన్ని చర్చిలకు, పాస్టర్లకు వెంకటవీరయ్య కేక్‌లు, స్వీట్ బాక్స్‌లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న అన్ని చర్చిలకు కేక్‌లు, స్వీట్ బాక్స్‌లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ క్రైస్తవ సోదర, సోదరమణీలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్, దిరిశాల దాసురావు, గరిదేపల్లి వెంకటేశ్వర్‌రావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, చిన్నబ్బాయి, నాయుడు శ్రీనివాస్, తూము శ్రీనివాసరావు, మువ్వ మురళీధర్‌రావు, యూసుఫ్, శేఖర్‌బాబు, మేడి యాకోబు పాల్గొన్నారు.

# సంతోషాలతో క్రిస్మస్ పండుగ జరుపుకోవాలి



**ప్రజాపక్షం/వైరా:** ప్రజలు సంతోషాలతో ఆనందంగా కుటుంబ సభ్యులతో కలిసి క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని వైరా విద్యుత్‌శాఖ డిఈ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.


# పెండింగ్ బిల్లులకు బాధ్యత బిఆర్ఎస్‌దే..

**-రూ. 10లక్షల లోపు బకాయిలు త్వరలో చెల్లిస్తాం**
**-ఉప ముఖ్యమంత్రి భట్టి**



**ప్రజాపక్షం/ఖమ్మం :** ప్రజాప్రతినిధులకు సంబంధించి పెండింగ్ బిల్లులను త్వరలో చెల్లిస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. పెండింగ్ బిల్లులకు బాధ్యత వహించాల్సిన బిఆర్ఎస్ ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదన్నారు. మంగళవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. సర్పంచులు, జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు మొదలైన ప్రజాప్రతినిధులు ఏడు డిసెంబర్ 2023 నాటికి చేసిన పనులకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా రూ. 1300 కోట్ల వరకు పెండింగ్‌లో ఉన్నాయని ఇందులో రూ. 10 లక్షల లోపు బకాయిలు రూ.400 కోట్లు ఉన్నాయని భట్టి తెలిపారు. సర్పంచులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పడుతున్న ఇబ్బందులను సిఎం రేవంత్‌రెడ్డి, తాను గమనించామని రూ. 10 లక్షల లోపు ఉన్న బకాయిలను త్వరలో విడుదల చేయాలని ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ పెద్దలు ప్రజాప్రతినిధులతో పనులు చేయించి బిల్లులు చెల్లించకుండా వారిని వీధుల పాలు చేశారని భట్టి ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు బిల్లులు చెల్లించకుండా ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు ధర్నాలు చేస్తాం, ఆందోళనలు చేస్తామంటూ ప్రకటనలు చేయడం సరికాదని భట్టి సూచించారు.

# క్రిస్మస్ వేడుకకు సిద్ధమైన చర్చీలు



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పలు సంఘాలకు చెందిన చర్చిలు క్రిస్మస్ పండుగ పర్వదిన సందర్భంగా విద్యుత్ దీపాలతో పలు రకాల రంగురంగులతో చర్చీలు జిగేల్ జిగేల్ మంటూ కళకళలాడుతున్నాయి. మండల పరిధిలోని పెద్ద కోరుకొండి, చెన్నూరు, చిన్న కోరుకొండి, చండ్రు పట్ల, కల్లూరు, పేరువంచ, తాళ్లూరు వెంకటాపురం, చిన్న కోరుకొండి, ఎర్రబోయినపల్లి, లింగాల, కప్పలబంధం తదితర పలు గ్రామాలలో చర్చిలన్నీ ఫాదర్లు, పాస్టర్లు ,ఆయా సంఘాల ఆధ్వర్యంలో చర్చిలన్నీ కళకళలాడుతున్నాయి. పలు గ్రామాలలో కాలనీలలో ఇండ్లపై నక్షత్రాలు విద్యుత్ దీపాలతో గృహాలన్నీ క్రిస్మస్ ట్రీ లతో కళకళలాడుతున్నాయి. పలు గ్రామాలలో ఉన్న క్రైస్తవులు చర్చి ఫాదర్లు, కన్యస్త్రీలు, ఉపదేశకులు, యువతీ యువకులు సంఘం వారితో ముందుగానే నృత్యాలతో పాటలతో క్రిస్మస్ తాత సందడి చేస్తూ బాల యేసు స్వరూపంతో శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇప్పటికే ఆయా చర్చిలో పరిధిలో సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. పశువుల పాకలు ఏర్పాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో ఉన్న చర్చ్‌ల ఆవరణలో ఏసు క్రీస్తు పుట్టుక రీతి తెలిపే పశువుల పాకను చర్చిలు ముందు గృహాల ముందు క్రైస్తవులు ఏర్పాటు చేసుకున్నారు. క్రైస్తవుల గృహాలను కూడా విద్యుత్ దీపాలతో ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పటికే గ్రామాలలో ఉన్న క్రైస్తవుల గృహాలు, బంధువులు ఉద్యోగస్తులతో దూర ప్రాంతంలో ఉండేవారు తో గృహాలు రెండు మూడు తరాల వారితో కళకళలాడుతున్నాయి. మరి కొందరు పట్నం నుంచి పల్లెకు పయనమయి వస్తున్నారు.

# శత వసంతాల సిపిఐని ఆదరించండి

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు**



**ప్రజాపక్షం/ సత్తుపల్లి :** ఈ నెల 26కు సిపిఐ పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గం వేంసూరు మండలంలో పార్టీ విస్తరణలో భాగంగా శత వసంతాల కార్యక్రమాన్ని సిపిఐ పార్టీ మండలాధ్యక్షుడు పిల్లి బాస్కర్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ మాట్లాడుతూ శత వసంతాల సిపిఐని ఆదరించాలని ప్రజలను కోరారు. శత వసంతాల కార్యక్రమంలో భాగంగా గ్రామ, గ్రామాన సిపిఐ జండాలు ఎగురవేసి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలన్నారు. కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో ఆవిర్భవించిదన్నారు. దేశంలో అనేక కార్మిక ,కర్షక ఉద్యమాలకు నాయకత్వం వహించి, ఈ దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని నిర్ణయించి పోరాడిన పార్టీ సిపిఐ అన్నారు దండు. తెలంగాణలో రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించి దున్నే వాడికే భూమి కావాలని నినాదంతో పోరాడి 4500 మంది అమరుల త్యాగాలతో తెలంగాణలో సుమారు 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన పార్టీ సిపిఐ అన్నారు. బ్యాంకుల జాతీయ కరణ కోసం, మహిళలకు ఓటు హక్కు కోసం భారత కమ్యూనిస్టు పార్టీ పోరాడిందన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో అన్ని మండలాల్లో విస్తరించి అనేక ప్రజా సంఘాలు నిర్మించి విస్తరణే లక్ష్యంగా అనేక గ్రామాల్లో పోరాటాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. వేంసూరు మండలంలో ప్రతి గ్రామంలో ఎర్రజెండా ఎగురవేసే పార్టీ విస్తరణ కోసం అనేక పోరాటాలు నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రానున్న రోజులలో ప్రభుత్వ భూములు పేదలకు పంచాలని , ఇళ్ళ స్థలాలు ఇవ్వాలనే నినాదంతో పెద్ద ఎత్తున్న పోరాటాలకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ ధ్యేయం

**-ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య**



**ప్రజాపక్షం/కామేపల్లి:** ప్రజల అభివృద్ధి సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ ధ్యేయమని పేదింటి ఆడబిడ్డలకు అండగా ఉంటామని ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య అన్నారు. మంగళవారం కామేపల్లి రైతు వేదికలో కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్, సీఎం సహాయ నిధి రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దివాళ తీయించారని, అందిన కాడికి మంత్రులు, ప్రజాప్రతినిధులు దోచుకుని తిన్నారని ఆరోపించారు. ఇది చాలదన్నట్లు ప్రభుత్వంపై అర్థం పర్థం లేని విమర్శలు చేస్తున్నారని అన్నారు. గత పాలకులు కుంభకోణాల్లో కూరకు పోయారని వారిని ఎవరు కాపాడలేరని వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్న ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. త్వరలో బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. ఈకార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీవో రవీందర్, ఏవో తారా దేవి, ఎస్ఐ సాయికుమార్, మండల వైద్యాధికారిణి డాక్టర్ నెల్లూరి చందన, కొండాయిగూడెం సొసైటీ ఛైర్మన్ హనుమంతరావు, కామేపల్లి సొసైటీ వైస్ ఛైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు గబ్బానాయక్, బావ్‌సింగ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మ య్య, సునీత లక్ష్మీ నారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తే అహ్మద్, మాజీ ఎంపీపీ జే లక్ష్మణ్‌నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డి సత్య నారాయణ, ఆర్ గోపిరెడ్డి, చల్లా మల్లయ్య, డి రామకృష్ణ, బి నరసింహనాయక్, శీలం పుల్లయ్య పాల్గొన్నారు.

# స్నానాల లక్ష్మీపురం గ్రామంలో పర్యటించిన డిప్యూటి సిఎం మల్లు భట్టివిక్రమార్క







**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో డిప్యూటి సిఎం మల్లు భట్టివిక్రమార్క మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా రామలింగేశ్వరస్వామి ఆలయం వద్దకు వెళ్లిన మల్లు భట్టివిక్రమార్క కు అర్చకులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మల్లు భట్టివిక్రమార్క శ్రీరామలింగేశ్వరస్వామి దేవస్థానం ఆవరణలో నిర్మాణం చేపట్టిన పలు అభివృద్ధి పనులను పరిశీలించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, సూతి సత్యనారాయణ, శీలం వెంకటనర్సిరెడ్డి, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డయాలసిస్ పేషెంట్‌కు ఆర్థికసాయం





**ప్రజాపక్షం/వైరా:** వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో లయన్ కంట్ల సురేష్ సహకారంతో నాగులమీరా అనే డయాలసిస్ పేషెంట్‌కు మంగళవారం నిత్యవసర సరుకులు రూ.5వేలు వైరా సాయిబాబా మందిరం వద్ద జరిగిన కార్యక్రమంలో అందించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు, క్లబ్ కోశాధికారి మరికంటి రాంగోపాల్, క్లబ్ సభ్యులు చెరుకూరు శ్రీనివాసరావు, చింతోజు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు : జైపాల్



**ప్రజాపక్షం/వైరా:** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ప్రజలందరికి వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ శుభాకాంక్షలు తెలిపారు. కరుణ, ప్రేమ, క్షమ, సహనం, ధాతృత్వం, త్యాగం, ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలను చైర్మన్ జైపాల్ అన్నారు.

## బాధితునికి కుటుంబానికి సండ్ర పరామర్శ



**ప్రజాపక్షం/పెనుబల్లి:** పెనుబల్లి గ్రామానికి చెన్ను ముత్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో బాధిత కుటుంబాన్ని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మంగళవారం పరామర్శించారు. మృతురాలి కుమారుడు ప్రముఖ పత్రికలో జర్నలిస్టుగా పనిచేస్తున్న చెన్ను కృష్ణను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబానికి సానుభూతిని వ్యక్త పరిచారు. ఆయన వెంట పెనుబల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకులు కోటగిరి సుధాకర్‌బాబు తదితరులున్నారు.

## రాములు మృతి ఉద్యమానికి తీరని లోటు



**ప్రజాపక్షం/కారేపల్లి:** సిపిఎం పార్టీ సభ్యుడుగా ఆర్టీసీ యూనియన్ నాయకుడిగా పని చేస్తున్న కోయల రాములు(58) అకాలంగా మృతి చెందడం ఉద్యమానికి తీరని లోటని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. ఖమ్మం హాస్పటల్ నందు మంగళవారం మృతి చెందిన కోయల రాములు మృతదేహాన్ని వారి స్వగృహమైన మాదారం గ్రామానికి తీసుకొచ్చిన విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ నాయకులు రాములు భౌతికాయంపై పార్టీ పతాకాన్ని ఉంచి జోహార్ తెలిపి నివాళులర్పించారు. రాములు కుటుంబానికి ప్రగాఢ సంతాపం సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, సిఐటియు రాష్ట్ర నాయకులు మధు, సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, ఎస్ఎ నబి, మండల కార్యదర్శి కే నరేంద్ర, నాయకులు కొడిశాల రామారావు, వేటుకూరి నాగేశ్వరరావు, పిట్టల నాగమణి, తుమ్మోజు రామ్మూర్తి, బాగా వెంకట అప్పారావు, ఎండి అబ్బాస్, సొంబశివరావు, పద్మ, సొసైటీ వైస్ చైర్మన్ ధారావత్ మంగీలాల్, కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, గ్రామస్తులు, శాఖ సభ్యులు సానుభూతిపరులు తెలిపారు.

# వేగు చుక్క మెరిసింది..లోకం మురిసింది



-ప్రేమామృతం పంచిన కరుణామయుడు
-నేడు లోక రక్షకురి జనన వేడుకలు
-చర్చీలలో ప్రత్యేక ప్రార్థనలకు ఏర్పాట్లు

**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ప్రేమ, కరుణా, జాలి, దయ గుణాల సందేశాన్ని ప్రపంచ మానవాళికి పంచి పెట్టిన కరుణామయుడు పుట్టిన పవిత్రమైన రోజు క్రీస్మస్ పండుగ. ఈ పండుగ అనగానే కొత్త బట్టలు, కేకు కటింగ్, ఇంటి పైన స్టార్స్,క్రిస్మస్ ట్రీ,క్రిస్మస్ తాతయ్య గుర్తుకు వస్తాయి. ప్రపంచకాలాన్ని క్రీస్తు శకంగా,క్రీస్తు పూర్వంగా విడదీసి చూస్తున్నారంటే యేసు ప్రభువు ఎంతటి మహోన్నతుడో, ఎంతటి మార్గదర్శకుడో మనం అర్థం చేసుకోవచ్చు, ఆ కరుణామయుని క్రీస్మస్ పర్వదినం సందర్భంగా ప్రజాపక్షం అందిస్తున్న ప్రత్యేక కథనం

**క్రిస్మస్ ఆవిర్భావం...**

క్రిస్టీ, మాసీ అనే ఇంగ్లీష్ పదాల కలయిక వల్లే క్రీస్మస్ అనే పదం అవిర్భవించింది. లాటిన్ భాషలోని మిస్సా(ది హోలీ మాస్)అను పదానికి పర్యాయ పదంగా వచ్చిదని చెప్తుంటారు. గ్రీకు భాషలోని క్రిస్టోస్ అనే పదం నుంచి క్రిస్మస్ పుట్టిందని మరికొందరు చెప్తుంటారు.

**పశువుల పాకలో ప్రభువు జననం...**

బెత్లహామ్‌లోని పశువుల పాకలో అర్ధరాత్రి మేరీ మాత, యేసోబు దంపతులకు యేసు క్రీస్తు జన్మించారు. క్రీస్తు పుట్టాగానే దివ్యదూత ప్రత్యేక్షమైయి బెత్లహామ్ నగర శివారులో నివశించే జ్ఞానులకు,గొర్రెల కాపరులకు విషయం తెలియజేసింది.అప్పుడు ఆకాశంలోని దివ్యతార దారి చూపగా వారు పరుగునా పశువుల పాకకు వచ్చి బాల యేసును చూసి తరించారు.ఆ తరువాత జ్ఞానులు బాల యేసునికి బంగారం, కస్తూరి సుగంధ,ద్రవ్యాలను సమర్పించి ధన్యాత్యులయ్యారని ప్రచారంలో ఉంది. అప్పటి నుంచి ప్రతి డిసెంబర్ 24 అర్ధరాత్రి దాటిన తరువాత క్రిస్మస్ పండుగను క్రైస్తవులు ఘనంగా జరుపుకుంటారు.

**క్రిస్మస్ కేకు...**

క్రిస్మస్ కేకు తయారు చేయడం అనేది పూర్తిగా పాశ్చాత్య సాంప్రదాయం, పాశ్చాత్య భోజనంల్లో కేకు అంతర్భాగం. ఇక ప్రత్యేక



సందర్భలైన పుట్టిన రోజు, పెళ్ళిరోజుల్లో కేక్ కట్ చేయడం చూస్తుంటాం, అందుకే ఎంతో ముఖ్యమైన క్రిస్మస్‌కి కూడా కేక్ కటింగ్ సాంప్రదాయాన్ని అనుసరిస్తున్నారు.క్రిస్మస్ కేక్ అంటే ప్రసాదం లాంటిదేం కాదు, అందరి నోటిని తీపి చేసి ఆనందంగా ఉండడానికి క్రిస్మస్ రోజున కేక్ కట్ చేస్తారు.

**క్రిస్మస్ ట్రీ...**

18వ శతాబ్ధంలో విక్టోరియా రాణి తన రాజ్య భవనంలో ఒక క్రిస్మస్ చెట్టు ఏర్పాటు చేయడంతో అది అత్యధికంగా ప్రాచుర్యం పొందింది. ఆ చెట్టుకు దీపాలు పెట్టి మొదటగా అలంకరించింది సంస్కరణోద్యమ పితామహులు మార్టిన్ లూథర్. అప్పటి నుంచి క్రిస్మస్ చెట్టును ఆనందానికి, పచ్చదనానికి,సిరి సంపదలకు చిహ్నంగా ప్రపంచంలోని అన్ని నాగరికతలు గుర్తించే ఆ క్రమంలోనే అది క్రిస్మస్ అలంకరణలో భాగమైయింది.పైగా చెట్టుకు ఇవ్వడమే తప్ప తీసుకోవడం తెలియదు, ప్రేమించిడం, క్షమించడం ప్రధానాంశాలుగా క్రిస్మస్ పండుగ రోజున క్రిస్మస్ చెట్టుతో ఇంటిని అలంకరిస్తారు.

**బోలెడు బహుమతులిచ్చే క్రిస్మస్ తాత...**

క్రిస్మస్ తాత సంప్రదాయం మూడవ దశాబ్ధంలో పరిచయమయ్యాడు. డెన్మార్క్ సెంయింట్ నికొలస్ అనే భక్తి పరుడైన క్యాథరిక్ బిషాస్ ఉదాంతమే శాంతాక్లాజ్ సృష్టికి మూలమని చెబుతారు.నికొలస్ బిషాష్ గా ఉన్న ప్రదేశంలో ఒక పేద రైతు తన కుమార్తెలకు కట్నాలు ఇచ్చి పెళ్ళి చేయలేక అవస్థలు పడుతుంటాడు. దాంతో నికొలస్ బిషాస్ బంగారు నాణాలున్న మూడు చిన్న మూటలను చిమ్నీ దారా ఇంట్లోకి వదిలి వేళ్తాడు. అలా వదిలిన జారి అక్కడే అరబెట్టి ఉన్న సాక్స్‌లో పడ్డాయి అని అలా ఆయన చేసిన మేలు ఒక పేద రైతు ఇంట్లో ఆనందాన్ని నింపింది. క్రిస్మస్ ముందు రాత్రి పడుకున్న తరువాత క్రిస్మస్ తాత ఇంటింకి వెళ్లి బహుమతులు ఇంటి ముందు పెట్టి తలుపు కొట్టి వెళ్లి పోయేవారు అలా మనం క్రిస్మస్ తాత అని అంటాం. విదేశాల్లో అయితే శాంతాక్లాజ్ అంటారు

# ధాన్యం చివర గింజ వరకు కొనుగోలు చేస్తాం

**29 కేంద్రాల నుంచి 2 లక్షల క్వింటాలు సేకరించాం**



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ధాన్యం చివర గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులు ఆందోళన చెందనవసరం లేదని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పేర్కోన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ను మంగళవారం సందర్శించారు. అక్కడ ఉన్న రైతుల ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్రం నిర్వహాకులతో మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలోని డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 29 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా దాదాపు 2 లక్షల క్వింటాల ధాన్యం ను కొనుగోలు చేసినటు తెలిపారు. విక్రయించిన ప్రతీ రైతులకు మదతు ధర తో పాటుబోనస్ కూడ వారి ఖాతాలలో జమ చేస్తున్నట్లు తెలిపారు. రైతుల వద్ద ఇక ధాన్యం లేదు అని రైతులు చెప్పే వరకు కొనుగోలు కేంద్రాల ఉంటాయని అన్నారు. ప్రసుత్తం వాతావరణంలో మార్పులు వస్తున్న సందర్భంగా ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఆయా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పట్టాలను రైతులు వినియోగించుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమమే డీసీఎంఎస్ లక్ష్యమని పేర్కోన్నారు. రైతుల ప్రయోజనాలకోసం అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ కె.సంధీప్, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, వివిధ సోసైటీ చైర్మన్ లు గూడవల్లి రాంబ్రహ్మాం, అనంతు కాశయ్య, సోసైటీ సీఈవో లు ఏ.నాగేశ్వరరావు, జగదీష్, మార్కెట్ కార్యదర్శి నాగేశ్వరీ, సూపర్వైజర్ భాస్కర్ పాల్గొన్నారు.

# పామాయిల్ సాగుపై రైతులకు అవగాహన



**ప్రజాపక్షం/కూసుమంచి :** మండలంలోని నేలపట్ల మరియు పోచారం గ్రామాలలో మంగళవారం నాడు రైతులకు పామాయిల్ పంట సాగుపై మండల వ్యవసాయ అధి కారి రామడుగు వాణి అవగాహన కార్య క్రమం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటల్లో పామ్ ఆయిల్ సాగు ప్రాధాన్యత సంతరించుకున్నదని, కావున రైతులందరూ ఈ పంట సాగు చేసేందుకు మొగ్గు చూపాలని కోరారు. నీటి వసతి బాగా ఉన్న ప్రాంతాలలో ఈ పంటను సాగు చేసుకోవచ్చని, ఒక ఎకరం వరి సాగు చేయడానికి సరిపడా నీటితో మూడు ఎకరాల పామాయిల్ పంటను సాగు చేయవచ్చు అని తెలియజేయడం జరి గింది. పామాయిల్ పంట వేసిన నాలుగో సంవ త్సరం నుండి 20 సంవత్సరాల వరకు దిగు బడి ఇస్తుందని, మొక్కలు, డ్రిప్పు మొదలైనవి సబ్సిడీలో అందుబాటులో ఉన్నాయని రైతులకు తెలియజేయడం జరిగింది. ప్రస్తుతం సాగు చేస్తున్న వరి, పత్తి ,మిర్చి వంటి పంటలలో ఎదురవుతున్న కూలీల సమస్యను కూడా అధిగ మించవచ్చని తెలిపారు. అనంతరం కూసుమం చిలోని నెల్లూరి జగన్ అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో డ్రం సీడర్ ద్వారా నేరుగా విత్తే వరి సాగు విధానాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రియాంక, వంశీకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలి : డిఎంహెచ్ఓ



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులోఉం టూ వైద్య సేవలను అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి తెలిపారు. మంచు కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వ ర్యంలో మంగళవారం ఖమ్మం నగరం లోని 16వ డివిజన్ ధంసలాపురం కాలనీలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ కళావతిబాయి సందర్శించారు. అనంతరం ధంసలాపురం కాలనీలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను ఆమె సందర్శించారు. మున్నేరు వరదలకు పాడైపో యిన పరికరాలు, రికార్డులన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలను అందించాలని తెలిపారు. వైద్య శిబిరాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య శిబి రంలో బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు.ఈ కార్య క్రమంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సైదులు, డిపివో మేకల దుర్గ, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యాధికారి విష్ణుసింగ్, సిహెచ్‌వో గోలి రమాదేవి, ఆరోగ్య పర్యవేక్షకులు తాళ్లూరి శ్రీకాంత్, హెల్త్ అసిస్టెంట్స్ రాధ, సత్యనారాయణ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వే ను యుద్ధప్రా తిపధికన పూర్తి చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలం లోని మంగాపురంతండా, నాచే పల్లి, బైరవునిపల్లి గ్రామాలలో మంగళ వారం సర్వే ను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. పలు గ్రామాలలో సర్వే లో పాల్గొని స్వయంగా లబ్దిదారుల తో మాట్లాడారు. సర్వేలోని అంశాల ను వారి నుంచి అడిగి తెలుసుకున్నారు. ఫోటోలు స్వయంగా తీసి సిబ్బంది కి సూచనలు అందించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ లబ్దిదారుల సర్వే బుధవారం తో ముగుస్తున్నందున్న దరఖాస్తుదారులు అంతా సర్వే కు సహకరించాలని సూచించారు. సర్వే బృందం ప్రతీ ఒక్కరికి ముందుగానే సమాచారం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పంచా యతీ అధికారి సి.హెచ్.శివ, ఆయా పంచాయతీ కార్యదర్శులు ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైన భైరవునిపల్లి, బోదులబండ విద్యార్థులు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు కబడ్డీలో ప్రతిభ చూపారు. జిల్లా స్థాయి లో సత్తా చాటి... రాష్ట్ర స్థాయి జట్టు కు ఎంపికయ్యారు. ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ ఎంపికల కోసం నిర్వహించిన పోటీలో మండలం కు చెందిన ఇరు వురు చోటు సంపాధించారు. బాలికల జట్టు కు భైరవునిపల్లి గ్రామానికి చెందిన గడ్డికొప్పుల తేజ, బాలుర జట్టు లో బోదులబండ కు చెందిన జి.గోపి అనే విద్యార్థులు కబడ్డీ జట్టులో ఎంపికైయ్యారు. ఈ నెల 27 నుంచి 30 వరకు జనగామ జిల్లాలో జరిగే కబడ్డీ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నారు. నేలకొండపల్లి మండలం లోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి జట్టులో చోటు సాధించటం పట్ల పలువురు అభినందించారు. రాష్ట్రం నుంచి జాతీయ స్థాయి జట్టుకు ఎంపిక కావాలని ఎంపీడీఓ యం.యరయ్య, తహశీల్దార్ మాణిక్యారావు మండల విద్యాశాఖాధికారి బాలిన చలపతిరావు పీఈటీ ప్రశాంత్ తదితరులు ఆకాంక్షించారు.

# బోయపాడు దర్గా వేలంపాట



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** సోలిపురం (బోయపాడు) గ్రామంలోని చుట్టుపక్కల గ్రామాలతో పాటు వివిధ జిల్లాలకు ఎంతో ప్రాముఖ్యత కలిగిన దర్గా 2025 సంవత్స రానికి దర్గా నిర్వాహకులు ముతవల్లి (ముజే వార్) షేక్ జానీ పాషా వేలంపాట నిర్వహిం చారు. ప్రతి సంవత్సరం లాగానే డిసెంబర్ నెలలో దర్గా పాట నిర్వహించి పాట ద్వారా వచ్చిన నగదును మసీదు అభివృద్ధికి ఖర్చు చేస్తామని భక్తుల సౌకర్యార్థం వసతులు కల్పిస్తామని తెలిపారు. దీంతోపాటు గ్రామంలో పలు మౌలిక వసతులకు ఆ నగదును కేటాయిస్తామని తెలిపారు. 2025 నాటి పాటను సోలిపురం గ్రామం చెందిన నూనావత్ అశోక్ ఐదు లక్షల 35వేల రూపాయలకు వేలంపాటను కైవసం చేసుకున్నాడు.ఈ వేలం పాటలో స్థానిక మాజీ సర్పంచ్ అలావత్ జ్యోతి శ్రీనివాస్ దర్గా ముజేవార్ ఎస్ కే జాన్ పాషా మాజీ సర్పంచ్ ఎర్నాకుల బాలు, సంగం మల్సూర్ పంది అంజయ్య తదితరులు వేలంపాటలో పాల్గొని పాట నిర్వహించగా సుమారు 48 మంది సోలి పురం గ్రామానికి చెందిన వ్యక్తులు 1000 రూపాయలు డిపాజిట్ గట్టి వేలంపాటలో పాల్గొనగా 5000 నుంచి మొదలైన వేలంపాట 5,35,000 కు నునావత్ అశోక్ కైవాసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బోయపాడు దర్గాకు వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని సౌకర్యాలు కల్పిస్తామని దర్గా అభివృద్ధికి పాల్పడతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎంపీ వైద్యులు శ్రీధర్, ఎర్ర నాగుల కెసియా ఎర్ర నాగుల పంతులు పంది అంజయ్య, పంది రాములు, బానోత్ లింగ భాను, నూత్ శివ తదితరులు పాల్గొన్నారు.